





# తెహల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం








హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 92 | శుక్రవారం ,8 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


## కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి..

బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం

తమ కార్యకర్తల సహనం పరీక్షించవద్దన్న బండి సంజయ్

దాడులు, దౌర్జన్యాలు తమ సంస్కృతి కాదన్న బండి సంజయ్



తెహల్కా: కరీంనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద జరిగిన దాడి ఘటనపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు



భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

గృహ విప్లవం, రెవెన్యూ సంస్కరణలతో తెలంగాణలో నవశకానికి శ్రీకారం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెహల్కా హైదరాబాద్ : ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా - మిగతా2లో

## బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్..

ఎల్లుండి కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం!



పశ్చిమ బెంగాల్ శాసనసభను రద్దు చేసిన గవర్నర్ ఆర్.ఎన్. రవి

ముగిసిన ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ పదవీకాలం

ఎన్నికల తర్వాత రాజీనామాకు నిరాకరించడంతో ఏర్పడిన సంక్షోభం

ఈవీఎంల ట్యాంపరింగ్ వల్లే బీజేపీ గెలిచిందని మమత ఆరోపణ

తెహల్కా: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నేడు (మే 7) అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవి అధికారికంగా ముగిసింది."భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174, క్లాజ్ 2 ప్రకారం నాకు దఖలుపడిన అధికారాలను ఉపయోగించి, పశ్చిమ బెంగాల్ శాసనసభను 2026 మే 7 నుంచి రద్దు చేస్తున్నాను" అని గవర్నర్ తన నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు.....- మిగతా2లో

## తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు

వివరాలు2లో





## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్

- కరీంనగర్‌లో గంగుల కార్యాలయం వద్ద బీజేపీ కార్యకర్తల దాడి
- కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసిన కేటీఆర్
- ప్రజాస్వామ్యంపై దాడి అన్న హరీశ్ రావు

తెహల్కా: కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుని కూడా బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు.- మిగతా2లో

## ఆ ఆదాయం మనకే రావాలి

-కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచన



7వ జిల్లా కలెక్టర్ల సమావేశం

పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష

స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచన

ప్రత్యేక ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం

## ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్).. డిజిటల్ డేటా కోసం వైసీపీ డిమాండ్

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కోరిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

-ఓటర్ల అక్రమ తొలగింపులు, డూప్లికేట్ ఎంట్రీలపై తీవ్ర ఆందోళన వ్యక్తం

-పారదర్శకత కోసం గుర్తింపు పొందిన పార్టీలకు జాబితా అందించాలని విజ్ఞప్తి

వివరాలు2లో

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్




-నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

తెహల్కా, హైదరాబాద్: అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. - మిగతా2లో

## తమిళ రాజకీయాల్లో మా పాత్ర లేదు..

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ టీవీకే పార్టీకి కాంగ్రెస్ మద్దతు... 113కి పెరిగిన బలం

-టీవీకే పార్టీకి కాంగ్రెస్ మద్దతు... 113కి పెరిగిన బలం

-అధికారానికి అవసరమైన మెజారిటీకి 5 సీట్ల దూరంలో విజయ్ పార్టీ విజయ్‌కు మద్దతిచ్చే ఎమ్మెల్యేల

-సంఖ్యపై గవర్నర్‌కు అనుమానాలు

విజయ్‌కు మద్దతిచ్చే ఎమ్మెల్యేల సంఖ్యపై గవర్నర్‌కు అనుమానాలు ఈ పరిణామాలతో తమకు సంబంధం లేదన్న బీజేపీ -2లో




## హైదరాబాద్‌లో మరో మెట్రో అద్భుతం..

-హైదరాబాద్‌లో 40 కి.మీ పొడవైన కొత్త మెట్రో కారిడార్‌కు ప్రణాళిక -శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి స్కిల్ యూనివర్సిటీ వరకు నిర్మాణం -అండర్‌గ్రౌండ్, ఎలివేటెడ్, భూమిపై వెళ్లేలా వినూత్న డిజైన్-ఈ మార్గాన్ని ఫేజ్-3లో చేపట్టాలని కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి



2

## కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి

కరీంనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద జరిగిన దాడి ఘటన పై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని, తమ కార్యకర్తలకు కూడా సహనం ఉంటుందని, కానీ ఆ సహనాన్ని పిరికితనంగా భావించవద్దని హెచ్చరించారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి జరిగిన విషయం తనకు ఆలస్యంగా తెలిసిందని అన్నారు. దాడులు చేయడం, దౌర్జన్యాలకు దిగడం తమ సంస్కృతి కాదని అన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు తమ సహనాన్ని పరీక్షించవద్దని బండి సంజయ్ అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నేతల నీతి వ్యాఖ్యలు చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. పదేళ్లలో ఆ పార్టీ చేసిన అరాచకాలను ప్రజలు మరిచిపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పాలన రజాకార్లను తలపించిందని ఆరోపించారు. దాడుల సంస్కృతిని ఆ పార్టీయే ఆరంభించిందని విమర్శించారు. గతంలో తాను చేపట్టిన ప్రజాసంగ్రామయాత్రను అడ్డుకోవడానికి బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నో ఇబ్బందులు సృష్టించాయని అన్నారు. నాడు పదుల సంఖ్యలో కార్లను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. మహిళా కార్యకర్తలపై కూడా దాడులు చేశారని ధ్వజమెత్తారు. గతంలో చేసిన దాడులను మరిచిపోయి ఇప్పుడు సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారని బండి సంజయ్ అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మహిళా స్వయం సహాయక బృందాలకు ఇస్తున్న వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. స్వయం సహాయక బృందాలు తీసుకునే రూ.10 లక్షల రుణానికి సంబంధించిన వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను ఈరోజు ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాని కి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక బృందాల సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు సీతక్క తెలిపారు.మహిళా సంఘాల రుణాల వడ్డీ కోసం రూ.2,500 కోట్లు వ్యయం చేస్తామని వెల్లడించారు. 'మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి' అనే నినాదంతో ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణమ వుతుందని వ్యాఖ్యానించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీతక్క తెలిపారు.

## ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్).. డిజిటల్ డేటా కోసం వైసీపీ డిమాండ్

రాష్ట్రంలో జరగనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని వైసీపీ డిమాండ్ చేసింది. ఈ ప్రక్రియకు ఉపయోగించే ఓటరు జాబితాను సెర్చ్ చేయగలిగే డిజిటల్ ఫార్మాట్‌లో తమకు అందించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో)ను కోరారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలంటే, ఓటరు జాబితా పూర్తి వివరాలు రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉండటం అత్యవసరమని అప్పిరెడ్డి అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల వారీగా, బూత్‌ల వారీగా సులభంగా వెతకగలిగేలా డిజిటల్ జాబితాను ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఓటర్ల జాబితాలో అక్రమ తొలగింపులు, డూప్లికేట్ ఎంట్రీలు, ఓటర్ల మార్పిడి వంటి అంశాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణల ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలు, భద్రతా చర్యలను బహిర్గతం చేయాలని కోరారు. సరైన ప్రక్రియ పాటించకుండా ఏ ఒక్క నిజమైన ఓటరునూ ఓటు హక్కుకు దూరం చేయకూడదని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సంబంధిత డిజిటల్ ఓటరు డేటాను తక్షణమే అందించాలని సీఈవోను కోరారు.

## హైదరాబాద్‌లో మరో మెట్రో అద్భుతం

ఈ కారిడార్ నిర్మాణం ప్రత్యేకంగా ఉండనుంది. ప్రయాణ సమయాన్ని 40 నిమిషాలకు పరిమితం చేసేలా భూమి లోపల (అండర్‌గ్రౌండ్), పిల్లర్లపై (ఎలివేటెడ్), నేలపై (ఎట్-గ్రేడ్) వెళ్లేలా మిశ్రమ పద్ధతిలో డిజైన్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ నుంచి కార్గో వరకు 2 కిలోమీటర్లు అండర్‌గ్రౌండ్‌లో, ఆ తర్వాత మన్సాన్‌పల్లి, పెద్ద గోల్కొండ, రావిర్యాల ఎగ్జిట్‌ల మీదుగా 20 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ మార్గంలో మెట్రో ప్రయాణిస్తుంది. ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన అంశం, రావిర్యాల ఎగ్జిట్ నుంచి స్కిల్ యూనివర్సిటీ వరకు 18 కిలోమీటర్ల దూరం భూమిపైనే రైలు పరుగులు పెట్టనుంది. ఇందుకోసం హెచ్ఎండీఏ నిర్మించనున్న 100 మీటర్ల వెడల్పు గల గ్రీన్‌ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్ల స్థలాన్ని మెట్రోకు కేటాయించారు. ఈ మార్గంలో మొత్తం 16 స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. వాస్తవానికి, మెట్రో రెండో దశలోని ఐదు కారిడార్ల డీపీఆర్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్స్ మెట్రో రైల్ లిమిటెడ్ నాలుగు నెలల క్రితమే కేంద్ర ప్రభుత్వానికి పంపింది. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ఈ ఎయిర్‌పోర్ట్-స్కిల్ వర్సిటీ మార్గాన్ని ఫేజ్-3లో చేపట్టాలని కేంద్రమంత్రి ఖట్టర్‌ను కోరడం ప్రభుత్వ ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది.

## తమిళ రాజకీయాల్లో మా పాత్ర లేదు

తమిళనాడులో నూతన ప్రభుత్వ ఏర్పాటుపై రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది. ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించిన నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన పూర్తి మెజారిటీకి దూరంగా నిలిచింది. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమ ప్రమేయం ఏమీ లేదని బీజేపీ స్పష్టం చేసింది. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. అయితే, టీవీకే 108 స్థానాలనే గెలుచుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన 5 మంది ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో ఆ సంఖ్య 113కు చేరింది. మరో ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతు కోసం టీవీకే. వీసీకే, వామపక్షాల వంటి చిన్న పార్టీలతో చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ విజయ్ గవర్నర్ ఆర్.వి. ఆర్లేకర్‌ను రెండుసార్లు కలిశారు. అయితే, సంకీర్ణ ప్రభుత్వానికి అవసరమైన పూర్తి మద్దతు ఉందని నిరూపించుకోవాలని గవర్నర్ సూచించినట్లు తెలుస్తోంది. మెజారిటీ లేకుండా ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారని, మద్దతిచ్చే ఇతర పార్టీల నుంచి స్పష్టమైన హామీలు ఎక్కడని గవర్నర్ విజయ్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి సమాధానంగా తాను ఫ్లోర్ టెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని విజయ్ గవర్నర్‌కు చెప్పినట్లు తెలుస్తోంది.

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు. పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి, రాష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో జరుపుతున్న సమీక్షలో భాగంగా గురువారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇన్ ఛార్జి మంత్రి ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్, వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులపై స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించాలని, జిల్లా స్థాయిలో అధికారయంత్రాగమంతా సమన్వయంతో పనిచేస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో అత్యధిక శాతం అధికారాలను కలెక్టర్లకే దాఖలు పరిచామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఒకసారి ప్రొసీడింగ్స్ ఇచ్చి, మొదటి బిల్లు వారి ఖాతాల్లో జమ అయిన లబ్ధిదారులందరికీ తదుపరి విడతల బిల్లులన్నిటిని సకాలంలోనే విడుదలయ్యేలా చూడాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా, పూర్తి పారదర్శకంగా జవాబుదారీ తనంతో పనిచేస్తూ అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలని ఈ విషయంలో ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సేకరించి పూర్తి స్థాయిలో వినియోగించకుండా మిగిలి ఉన్న భూముల్లో అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరైనా వివిధ కారణాలతో నిర్మాణాలను పూర్తి చేయని వారికి కూడా వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్లు పూర్తి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని, లబ్ధిదారులు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని , ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణపు పనులు ఏ స్థాయిలో ఉన్నా, ఈ నెల 20 వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. అర్హులైన పేదలనే లబ్ధిదారులగా ఎంపిక చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ కార్యాలయాలన్నిటిని ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నెలకొల్పేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో, అవసరానికి అనుగుణంగా , అదనంగా మరో తహశీల్దార్ ను నియమించనున్నామని మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్నభూ వివాదాల సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమన్నారు. ఈ దిశలో మరింత వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అటవీ, రెవెన్యూ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా రెవెన్యూ విభాగంలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చి ఆర్డీవోలకు విస్తృతమైన అధికారాలు కల్పించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా, ఇతర ప్రయోజనాలకు వీటిని వినియోగిస్తే అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ పరిపాలనను బలోపేతం చేయడంలో భాగంగా సర్వే, సెటిల్మెంట్స్, భూ రికార్డుల శాఖ ద్వారా సమగ్ర సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్

కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుని కూడా బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఈ ఘటనను బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావు తీవ్రస్థాయిలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులకు తావులేదని, ఇది అధికార పార్టీ అండతో జరుగుతున్న దుశ్చర్య అని వారు మండిపడ్డారు.ఘటన జరిగిన వెంటనే కౌశిక్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్న కేటీఆర్... కౌశిక్ రెడ్డితో పాటు అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తల భద్రత గురించి ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి (బండి సంజయ్) ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు ఇలా బహిరంగంగా దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇది శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.మాజీ మంత్రి హరీశ్ రావు ఈ ఘటనను 'ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి'గా అభివర్ణించారు. ఎమ్మెల్యే కార్యాలయంపై కర్రలు, రాళ్లతో దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గూండాయిజం పెచ్చుమీరుతోందని, పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని హరీశ్ రావు మండిపడ్డారు.

# బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నేడు (మే 7) అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవి అధికారికంగా ముగిసింది."భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174, క్లాజ్ 2 ప్రకారం నాకు దఖలుపడిన అధికారాలను ఉపయోగించి, పశ్చిమ బెంగాల్ శాసనసభను 2026 మే 7 నుంచి రద్దు చేస్తున్నాను" అని గవర్నర్ తన నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు.ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలను అంగీకరించని మమతా బెనర్జీ, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం తలెత్తడంతో గవర్నర్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు, ఈ పరిణామంపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) ట్యాంపరింగ్ ద్వారానే బీజేపీ గెలిచిందని ఆమె ఆరోపించారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీతో కుమ్మక్కై తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నిందని విమర్శించారు. బీజేపీ విజయాన్ని "అనైతికం" అని ఆమె అభివర్ణించారు.గవర్నర్ నిర్ణయంతో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఎల్లుండి బీజేపీ నేతృత్వంలో నూతన ప్రభుత్వం కొలువుదీరనున్నట్టు సమాచారం.

## ఆ ఆదాయం మనకే రావాలి

"ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే ఉత్పత్తులకు నాణ్యత, సరైన బ్రాండింగ్ జోడిస్తే వాటికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుంది. తద్వారా మన రాష్ట్ర ఆదాయం మనకే దక్కుతుంది," అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మనం రోజూ వినియోగించే ఎన్నో వస్తువుల కొనుగోలు ద్వారా మన డబ్బు విదేశాలకు వెళుతోందని, ఈ పరిస్థితిని మార్చి స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైన 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధిపై సమీక్షిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "అరకు కాఫీ ఎలాగైతే ప్రపంచవ్యాప్తంగా ఒక బ్రాండ్‌గా నిలిచిందో, అదే స్ఫూర్తితో ఏపీలోని ప్రతీ జిల్లా నుంచి ప్రత్యేక ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దాలి" అని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి వస్తున్న భారీ పరిశ్రమలకు అనుబంధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) వ్యవస్థను పటిష్టంగా నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. "గూగుల్ డేటా సెంటర్ రాష్ట్రానికి రావడం వల్లే క్యారియర్ ఏసీ సంస్థ ఇక్కడ పెట్టుబడులు పెట్టింది. భవిష్యత్తులో డేటా సెంటర్లకు అవసరమైన బల్క్ చిల్లర్స్‌ను ఇక్కడి నుంచే సరఫరా చేసే అవకాశం ఉంది. అదేవిధంగా, అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌కు అవసరమైన పరికరాలను తయారుచేసే ఎకోసిస్టమ్‌లో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషించాలి" అని ఆయన వివరించారు. పారిశ్రామిక పార్కులు, ఉత్పత్తి కేంద్రాల వద్ద ఈ ఎంఎస్ఎంఈ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు.పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే సంస్థలకు భూ కేటాయింపుల వంటి ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. 22ఏ పరిధిలో ఉన్న ఏపీఐఐసీ భూములను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలని, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీల ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా, బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి, వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా.. వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ కార్పొరేషన్‌ఏర్పాటు చేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్ర త్యేక కృత జ్ఞతలు తెలిపిన రాష్ట్ర ప్ర భుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి.తెహెల్కా న్యూస్:

తెలంగాణ రాష్ట్రంలో కురుమ స మాజ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశ గా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నకు రు మకార్పొరేషన్ ఏర్పాటు నిర్ణ యం చారిత్రాత్మకమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మె ల్యే బీర్ల అయి లయ్య పేర్కొన్నారు.ఎన్నో సంవ త్సరాలుగాకురుమ సమాజంకోరు తున్నకోరికను కురుమఏకైక ఎమ్మె ల్యేగాతాను అడగగానే కురుమకు లాన్ని గౌరవించి ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నిర్ణ యం తీసుకోవడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రివర్గానికి ఎమ్మె ల్యే బీర్ల అయిలయ్యప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమ సమాజం తరఫున తమ మాటను వినిపించగా, వెంటనే స్పందించి కురుమ కార్పొరేషన్ ఏర్పాటుచేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కురుమ అభివృద్ధి, సంక్షేమం, ఆర్థి క పురోగతిని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయం సమాజా నికి కొత్త నమ్మకాన్ని ఇచ్చిందన్నా రు. అలాగే కురుమ సమాజానికి సేవ చేసే నాయకుడిని త్వరలోనే కా ర్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తా మని ప్రభుత్వం ప్రకటించడం మరింత ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ ప్రజాప్రభుత్వం అన్ని కులాలను సమానంగా గౌరవిస్తూ బీసీల అభివృ ద్ధికి పెద్దపీట వేస్తూ సావాజిక న్యాయం దిశగా ముం దుకు సాగుతోందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కొనియాడారు. కురుమ సమాజం తరఫున మరో సారి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రికి, మంత్రివర్గానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హృదయపూర్వ క కృతజ్ఞతలు తెలిపారు.



# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం. బిజెపి,బిఆర్‌ఎస్ పార్టీలఆధ్వర్యం లోరైతుల మహాధర్నా

యాదాద్రి భువనగిరి.తెహెల్కా న్యూస్:

మండల తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ బిజెపి, రైతన్న ఆధ్వర్యంలో తుక్కాపూర్ ఎక్స్ రోడ్, నల్లగొండ రోడ్డు. పైన రైతులు మహాధర్నకు దిగారు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వహించాలంటూ రైతులు పండిం చిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఈ ప్రాంతం ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి రైతులను పట్టించుకున్నపాపా న లేదు.తప్పుడు హామీలు ఇచ్చు కుంటూ ప్రజలను మోసం చేస్తుండు తక్షణమే రైతుల వద్ద ఒడ్లు కొ నుగోలు చేయాలని , రైతుల ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, పుట్ట వీరేష్ యాదవ్ మాజీ ఎంపిటిసి రాసాల మల్లేష్ యాదవ్, నల్లమస సత్య నారాయణ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, వార్డ్ మెంబర్స్, ఎల్లంకొండ రాజశే ఖర్ రెడ్డి, వలుపు దయాకర్, రత్నా పురం శ్రీకాంత్, వసంత కృష్ణవేణి, దోమటి దేవేందర్, జనగాం యాద గిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు. రాసాల శేఖర్ యాదవ్, ఎల్లంకొండ సుదర్శ న్ రెడ్డి, కాటం రాజమోహన్, నా యకులు పడమటి జైపాల్ రెడ్డి, జక్కిడి రాజశేఖర్ రెడ్డి, గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.





# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం,కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమా నికి హాజరైన శాసనసభ్యులు కుం భం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి.తెహెల్కా న్యూస్:

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భువనగిరి పట్టణ సుందరీకరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భువనగిరి పట్టణాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పట్టణ ప్రజలకు మెరుగై న మౌలిక వసతులు కల్పించే దిశ గా అభివృద్ధి పనులు వేగంగా కొన సాగుతున్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించిన మౌలిక సదుపాయాల పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని తెలిపారు. అనంతరం అతిత్వరలో నే గృహప్రవేశ కార్యక్రమం నిర్వహి స్తామని వెల్లడించారు. మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్న ఆయన,మూ సి నదిపై రూ.50 కోట్ల వ్యయంతో బ్రిడ్జి మంజూరైందన్నారు. అలాగే జూలూరు,అనాజీపురం,శివారెడ్డి గూడెం ప్రాంతాలకు సంబంధించి న బ్రిడ్జిల నిర్మాణ పనులు కూడా ప్రజాపాలనలో భాగంగా చేపడు తున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ స మావేశంలో పలు అభివృద్ధి అంశా లపై చర్చించి కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ ఛైర్పర్సన్,కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్,ప్రజాప్రతి ని ధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పథకాలు సాధించిన క్రీడాకారులకు సన్మానం చేసిన మంచాల సొసైటీ చైర్మన్.. ఎన్ రామకృష్ణ రెడ్డి

మంత్రాలయం తెహెల్కా న్యూస్ :

రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ లో నిర్వహించిన ఇండియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన యువ క్రీడాకారులు ప్రతిభ చాటారు. మంత్రాలయం టౌన్‌కు చెందిన చిన్న నాగయ్య గోల్డ్ మెడల్ సాధించగా, వినయ్ బ్రాంజ్ మెడల్, నరసింహులు సిల్వర్ మెడల్ అందుకొని నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మాధవరం లోనిటీడీపీ పార్టీ కార్యాలయంలో, మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి ముగ్గురు క్రీడాకారులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో ఆనందంగా ఉందని,కష్టపడి సాధన చేస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అనడానికి మంత్రాలయం యువతకు ఇవే ఆదర్శాలు అని అభినందించారు.అలాగే భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.



# ప్రెస్ క్లబ్‌లో జోరుగా శిక్షణ శిబిరాలు



హైదరాబాద్:

ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం మొదలైంది. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈసీ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ గురువారం ఉదయం శిబిరాన్ని ప్రారంభించారు. చెస్, యోగా శిబిరాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ (శాట్), తెలంగాణ చెస్ సంఘం సహకారంతో చిన్నారులు యోగా, చెస్‌లో మెళకువలు నేర్చుకుంటున్నారు. చెస్ సంఘం అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ వ్యక్తిగతంగా చిన్నారులకు చదరంగంలో శిక్షణ ఇస్తున్నారు. త్వరలోనే పెయింటింగ్‌లో కూడా శిబిరం మొదలవనుంది.

# భక్తులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు - శ్రీమఠం పీఠాధిపతులు హెచ్చరిక



మంత్రాలయం తెహెల్కా న్యూస్ :

భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగించినా సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం ఆయన మఠం సిబ్బందితో కలిసి పరిమళ ప్రసాద వితరణ కేంద్రం, అన్నపూర్ణ భోజనశాల, విఐపి భోజనశాల, సర్వదర్శనం క్యూలైన్లను ఆకస్మికంగా పరిశీలించారు.ప్రసాదాల నాణ్యత, పరిశుభ్రత, భక్తులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా తనిఖీ చేశారు. వంటశాల సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. మంత్రాలయానికి వచ్చే ప్రతి భక్తుడూ సంతృప్తితో వెళ్లాలని, సేవా భావంతో పని చేయాలని ఆదేశించారు. భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని స్పష్టం చేశారు.స్వామీజీ వెంట మఠం మేనేజర్ ఎస్ కె. శ్రీనివాస్ రావు , ప్రకాష్ స్వామి,ప్రధాన అర్చకులు మరియు అధికారులు ఉన్నారు.

# శ్రీమఠం లో గురువారం పూజలు

మంత్రాలయం తెహెల్కా న్యూస్:

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర మఠంలో వైశాఖ మాసం గురువారం సందర్భంగా శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో విశేషంగా పూజలను నిర్వహించారు. ముందుగా శ్రీరాఘవేంద్ర స్వామి మూల



బృందావనంకు ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చనాల నడుమ, పాలు, పెరుగు, తేనె కొబ్బరి నీరు వంటి వివిధ రకాల పళ్ళ రసాల ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకంను నిర్వహించి, దూప దీప నివేదనలు సమర్పించారు.అనంతరం సంస్థాన పూజల్లో భాగంగా పూర్ణ బోధ మండపంలో శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ, శ్రీ మూలరాముల విగ్రహాలకు విశేష పూజలను నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:
పట్టణం 24 వార్డులో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కు మార్ రెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజలకు సొంత ఇంటి కలనెర వేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ మని అన్నారు ప్రతి పేదవాడుసొం తింటిలో ఉండాలని దానికి ప్రభు త్వం పూర్తిగా సహకరించి ఇందిర మ్మ ఇల్లు నిర్మాణం చేయించి పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తుం దని ప్రజల హక్కుల్లో భాగంగా గూడు ఉండాలని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తుందని కూడు లో భా గంగా సన్న బియ్యంతో ప్రతి పేద వాడు కడుపునిండా ప్రతిరోజు తిం టున్నారని ముఖ్యమైన సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద లకు అండగా నిలుస్తుందని నేటికీ ఏనాటికైనా కాంగ్రెస్ ప్రభుత్వమే పేద ప్రజల అండగా నిలుస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చల్లగురువుల కృష్ణవేణి మున్సిప ల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి,వైస్ చైర్మన్ పోతంశెట్టిశెట్టి మంజుల, వార్డు కాంగ్రెస్ నాయకులు చల్లగు రుకుల రఘు బాబు,గంగరాజు సూర్య ప్రకాష్ కౌన్సిలర్ జలగం విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ సేవాభావంతో పనిచేయండి

-ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు



తెహల్కా హైదరాబాద్:
ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు సూచించారు. వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని, ముఖ్యంగా సమాజంలోని "పూరెస్ట్ ఆఫ్ ది పూర్" కు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలవాలని ఉద్బోధించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 44 మంది గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు గురువారం మంత్రి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాల్సిన కీలక బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఛాలెంజ్‌గా స్వీకరించి ముందుకు సాగితే కలిగే సంతృప్తి అమూల్యమని అన్నారు. ఆదర్శవంతమైన సేవలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని యువ అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్
మెదక్ జిల్లాప్రతినిధి 07 మే



వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు. గురువారం కొల్చారం మండలం పోతమ్శెట్టిపల్లిలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతువారము సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని , రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని పిలునిచ్చారు. నూతన వంగడాలు, పనిముట్లు,యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసిల్దార్,అధికారులు పాల్గొన్నారు.

# స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంపు ను విజయవంతంగా నిర్వహించాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు







యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:
కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఐ=ఐ~ా ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంప్ కార్యక్రమం అమలుపై జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించ డం జరిగింది. అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... బాలికల భద్రత,పోషణ,సాధికార త మరియు ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలతో చేపడుతున్న "స్నేహ" కార్యక్రమాన్ని అన్ని శాఖల సమ న్వయంతో సమర్థవంతంగా అమ లు చేయాలని సంబంధిత అధికా రులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తూ,వారివ్యక్తిత్వ వికాసానికి దోహదపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తె లిపారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ పెట్టి మంచి నడవకను పిల్లల కు అలవర్చాలని,తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంటే పిల్లలు కూడా అదే క్రమశిక్షణతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి మహిళా శిశు సంక్షేమ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,విద్యాశాఖ,పోలీస్ తదితర శాఖలు పరస్పర సమన్వ యంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికా రి నాగిరెడ్డి మాట్లాడుతూ... సమ్మర్ హాలిడేస్ క్యాంపుల ద్వా రా కిశోర బాలికలకు ఆరోగ్య పరి రక్షణ,పరిశు భ్రత,పోషకాహారం,బా ల్య వివాహాల నివారణ,వ్యక్తిత్వ వికాసం,జీవన నైపుణ్యాలునాయ కత్వ లక్షణాలపై ప్రత్యేక అవగాహ న కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. అదేవిధంగా క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు,యోగా,కళా నైపు ణ్యాల అభివృద్ధికి సంబంధించిన శిక్షణలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐడ్పీ సీఈవో శోభారాణి,వైద్య ఆరోగ్యశాఖ అధి కారి మనోహర్,జిల్లా సంక్షేమ అధి కారి నరసింహారావు,జిల్లా విద్య శాఖ

# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణను వేగవంతం చెయ్యాలి

-రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర
తెహల్కా హైదరాబాద్ :





నల్గొండ జిల్లాలో రానున్న 15 రోజులు యుద్ధ ప్రాతిపదికన ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర చెప్పారు. గురువారం ఆయన జిల్లాలోని చిట్యాల మండలం, పెదకాపర్తి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇదే మండలం వట్టిమర్తిలో రైస్ మిల్లును తనిఖీ చేశారు. అనంతరం ఆయన సూర్యాపేట జిల్లా వెళుతూ మార్గమధ్యంలో నల్గొండ జిల్లా పరిధిలోని కామినేని ఆస్పత్రి సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్, ధాన్యం కొనుగోలు ఏజెన్సీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నల్గొండ జిల్లాలో అధికారులు, సిబ్బంది ధాన్యం సేకరణ బాగా చేస్తున్నారని, అయితే ఇంకా వేగం పెంచాలని ,ధాన్యం సేకరణ తక్కువగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అలాగే పెండింగ్ ఉన్నచోట ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ను వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని, ధాన్యం అమ్మిన రైతులకు జాప్యం లేకుండా చెల్లింపులు చేయాలని, తూకం, ట్రాన్స్పోర్ట్, హమాలి, మిల్లుల వద్ద అన్ లోడింగ్ వేగంగా జరిగేలా చూడాలన్నారు. జిల్లా యంత్రాంగం ధాన్యం సేకరణలో సమస్యలను గుర్తించి పరిష్కరించడంతోపాటు, సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వడదెబ్బకు గురికాకుండా, టెంట్లు, తాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్లు ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వాహనాల కేటాయింపును ఎప్పటికప్పుడు ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమీక్షిస్తూ ప్రతిరోజు వాహనాలను అవసరమున్న చోటుకు తరలించేలా చూడాలన్నారు. అదనపు వాహనాలను సిద్ధంగా ఉంచుకొని ఎక్కడ అవసరముంటే అక్కడకు పంపించాలని చెప్పారు. హమాలీల కొరతను అధిగమించేందుకు అవసరమైతే దగ్గర ప్రాంతాల నుండి తెప్పించాలని ఆయన సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి ధాన్యం సేకరణ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన టార్పాలిన్లు సమకూర్చిందని, అంతేకాకుండా మిల్లర్ల చార్జీలు కూడా చెల్లించడం జరిగిందని, బాయిల్డ్ రైస్ టార్గెట్ అడ్వాన్స్ గా ఇచ్చామని ఆయన తెలిపారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా 11 కోట్ల కొత్త గన్ని బ్యాగులు తీసుకురావడం జరిగిందని చెప్పారు. అందువల్ల మిల్లర్లు ధాన్యం సేకరణలో పూర్తి సహకారం అందించాలని మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని కోరారు. రానున్న రెండు వారాలు యుద్ధ ప్రాతిపదికన పని చేసి ధాన్యం కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత దాన్యం సేకరణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లాలో రబీ ధాన్యం సేకరణ వివరాలను కమిషనర్ కు తెలియజేస్తూ నల్గొండ జిల్లాలో రబీ దాన్యం సేకరణకై 457 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని , కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 800 లారీలను మిల్లులకు కేటాయించడం జరిగిందని, మిల్లుల వద్ద ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకునేందుకు లారీలతో పాటు,అవసరమైనంత మంది హమాలీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాన్యం సేకరణ పై ప్రతిరోజు టెలి, వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమీక్షించడమే కాకుండా, మిల్లర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, ట్రాన్స్పోర్ట్ , సహకార, మార్కెటింగ్, రెవెన్యూ, ఇతర అధికారులు నల్గొండ జిల్లాలో దాన్యం సేకరణ కు తీసుకుంటున్న చర్యలపై వివరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కేటీఆర్ వరంగల్ సభలో పెట్టారు





-మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
తెహల్కా హైదరాబాద్:
వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని, 100 రోజుల్లో చేస్తామన్న హామీలు 900 రోజులు అయినా నెరవేర్చలేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. గురువారం బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు నిన్న కేటీఆర్ వరంగల్ సభ పెట్టారని ఆయన అన్నారు. వరంగల్ మీటింగ్ కు ఊహించని విధంగా రైతులు వచ్చారు. కేటిఆర్ స్పీచ్ విన్న తర్వాత ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెత్తాయన్నారు. కేసీఆర్, కేటీఆర్ ను తిట్టడమే వీళ్ళ అజెండా అని,
వరంగల్ లో ప్రభుత్వం రైతు మేళా పెట్టి రైతులు ఇంటికి వెళ్తామంటే అక్కడి నుంచి పోనివ్వడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మాటలను నమ్మిన రైతులు రియలైజ్ అవుతున్నారని మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి మెప్పు పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబాన్ని తిడితే మంత్రి పదవులు వస్తాయి. పనులు అవుతాయని మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతున్నారని, చరిత్ర గురించి మాట్లాడాలంటే అందరి చరిత్రలు బయటకు వస్తాయన్నారు. కేసీఆర్ ను బ్రోకర్ అని రేవంత్ రెడ్డి అన్నప్పుడు మహేష్ కుమార్ గౌడ్ ఎక్కడ ఉన్నారు...? కేసీఆర్ చావును రేవంత్ రెడ్డి కోరితే మహేష్ కుమార్ గౌడ్ ఎందుకు మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆత్మహత్యలు 890 మంది రైతులను ఆదుకోవాలని, నిజామాబాద్ లో పసుపు బోర్డు తెస్తామని చెప్పి బీజేపీ ఎంపీ అరవింద్ మాట తప్పారని విమర్శించారు. పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ ను అడ్డుకుని కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుపై బీజేపీ గూండాలు దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బిఆర్ఎస్ పార్టీపై దాడి చేస్తున్నాయని ఆరోపించారు. ఈ సమావేశం లో కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కె .వాసుదేవ రెడ్డి , అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి బీసీ కమిషన్ మాజీ సభ్యులు కె .కిషోర్ గౌడ్ ,ఉపేంద్ర చారి పాల్గొన్నారు.

# యాదవ సహకార కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన -- గజ్జి భాస్కర్ యాదవ్

ఎల్బీనగర్ మే 07,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



యాదవ సహకార కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన గజ్జి భాస్కర్ యాదవ్ ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ మరియు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని, మరియు రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ని మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మరియు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మరియు మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని మర్యాదపూర్వక కలిసి వారి ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.యాదవ సహకార కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన నేను యాదవ సంఘానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు తీస్తోంది

-కోదాడ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్

తెహల్కా, కోదాడ:

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భవిష్యత్తు బీఆర్ఎస్ దే అని స్పష్టం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి నిరుద్యోగులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం దారుణంగా



మోసం చేసిందని మండిపడ్డారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు. పైగా కేసీఆర్ మైనారిటీలకు ఇచ్చిన ప్రయోజనాలను సైతం రేవంత్ రెడ్డి ఆపేశాడు. ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ నిధులు రావడం లేదు. ఎస్సీ-ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ రెండున్నరేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి లబ్ధి కూడా జరగలేదన్నారు. కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగింది. కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంతంలోని పొలాలు పారాయి. గతంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏనాడైనా కోదాడకు గోదావరి జలాలను తీసుకురాగలిగారా? బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే ఎస్సారెస్పీ ఫేజ్-2 పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాం. ఎన్నికల్లో ఓడిపోయినా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నిత్యం ప్రజల్లో ఉంటున్నాడు. కానీ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం కేవలం ఆన్లైన్ కే పరిమితమైంది. అసలైన నాయకుడు ఎవరో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పసలేని ఈ కాంగ్రెస్ పాలన ఎప్పుడెప్పుడు పోతుందా అని జనం ఎదురుచూస్తున్నారు. ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ పాలన రావాలని బలంగా కోరుకుంటున్నారని హరీశ్ రావు అన్నారు.

# మేము ఎలా బ్రతకాలి,కాలనీవాసుల ఆవేదన

-రహదారి విస్తరణ ప్రతిపాదన ప్రస్తుతానికి విరామించుకోవాలని కమిషనర్‌కు

-మెమోరాండం అందజేసిన -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,మే 07,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

టికేఆర్ కమాన్ నుండి--ఓవైసీ జంక్షన్ మధ్య 200 అడుగుల రహదారి విస్తరణ ప్రతిపాదన ప్రస్తుతానికి విరామించుకోవాలని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినయ్ కృష్ణరెడ్డి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో టీకేఆర్ కమాన్ జంక్షన్ నుండి ఓవైసీ జంక్షన్ వరకు ప్రతిపాదిత 200 అడుగుల రహదారి విస్తరణ మరియు 6 లేన్ ఫ్లైఓవర్/గ్రేడ్ సెపరేటర్ నిర్మాణం వల్ల స్థానిక నివాసితులు తీవ్రంగా ప్రభావితమవుతున్న నేపథ్యంలో, ఆ ప్రతిపాదనను పునర్విచారించి విరామించుకోవాలని చేయాలని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కోరడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతు ప్రతిపాదిత ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రస్తుత ఇన్నర్ రింగ్ రోడ్‌ను ఇరువైపులా 25 అడుగులు చొప్పున విస్తరించాలనుకోవడం వల్ల మార్గం వెంట ఉన్న వందలాది ఇళ్లకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు.గతంలో 2004,2007 సంవత్సరాల్లో జరిగిన 150 అడుగుల రహదారి విస్తరణలోనే అనేక కుటుంబాలు తమ ఇళ్లను పూర్తిగా లేదా భాగంగా కోల్పోయిన విషయాన్ని



గుర్తుచేశారు.అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ గతంలో మా యొక్క ఇంటి స్థలాలు 200 గజాల స్థలం ఉంటే అప్పటి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 100 గజాలు మిగలడం జరిగింది అని,మళ్ళీ ప్రస్తుతం రోడ్డు విస్తరణ పేరిట ఉన్న ఇంటి స్థలం ఇచ్చి మేము ఎలా బ్రతకాలి అని అన్నారు.ప్రస్తుతం 200 అడుగుల విస్తరణ అమలు చేస్తే,ఇప్పటికే నష్టపోయిన కుటుంబాలు మరింత నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల్లో పోచమ్మగడ్డ, మారుతి నగర్, న్యూ మారుతి నగర్, కాటికొంకుంట, సత్యనగర్, మయూరిపురం కాలనీ,మారుతి నగర్ (మందమల్లమ్మ) వంటి కాలనీలు ఉన్నాయని, సుమారు 272 నుండి 300 ఇళ్లు ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రస్తుత 150 అడుగుల రహదారి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తోందని,సర్వీస్ రోడ్లు కూడా అందుబాటులో ఉన్నాయని, మిధాని డిపో నుండి మారుతి నగర్ వరకు ఇప్పటికే ఫ్లైఓవర్ నిర్మించబడిందని తెలిపారు.ఈ మార్గంలో పెద్దగా ట్రాఫిక్ సమస్యలు లేవని స్పష్టం చేశారు.ఇక్కడ ఉన్న 150 ఫీట్ల ఇన్నర్ రింగ్ రోడ్డు వల్ల భవిష్యత్తులో దాదాపు మరో 25 సంవత్సరాల వరకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు.ఇక్కడ ఫ్లైఓవర్ అవసరం లేదని అన్నారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు మేము వ్యతిరేకం కాదని, కానీ అవసరం ఉన్న చోట్లే ఫ్లైఓవర్లు నిర్మించాలని అన్నారు. బండ్లగూడ ఆనంద నగర్ చౌరస్తా, హస్తినాపురం చౌరస్తా వంటి తీవ్ర ట్రాఫిక్ సమస్యలున్న ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ నేపథ్యంలో స్థానిక ప్రజల ఇళ్లు మరియు జీవనోపాధిని కాపాడే దృష్ట్యా 200 అడుగుల రహదారి విస్తరణ ప్రతిపాదనను వెంటనే పునర్విచారించలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కమిషనర్ ని కోరారు.అనంతరం కమీషనర్ మాట్లాడుతూ అధికారులచే మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి తగు నివేదిక తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో భారస నాయకులు రవి ముదిరాజ్,చలమల యాదిరెడ్డి,శ్రీనాథ్,కనకేష్ కాలనీవాసులు నవరత్నం,నర్సింహ చారి,జగదీశ్,శ్యామ్,శ్రీనివాస్ సాగర్,సుఖ్ జీవన్ రెడ్డి,సురేందర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,సమీర్, గౌస్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సంగీత ప్రియులకు మరపురాని సంగీత వేడుక

-జూన్ 13న శిల్పాకల వేదిక లో "టైమ్‌లెస్ విత్ సునీత ఉపద్రష్ట"

తెహల్కా, హైదరాబాద్: వేదం ఆర్ట్ ఆధ్వర్యంలో జూన్ 13న,

హైదరాబాద్‌లోని శిల్పకళావేదిక సంగీత ప్రియులకు మరపురాని సంగీత వేడుకగా నిలవనున్న ప్రముఖ గాయని సునీత ఉపద్రష్ట స్పష్టం చేశారు. కాన్సర్ట్ ప్రత్యేకతలు, సంగీత కాన్సెప్ట్, ప్రేక్షకులకు అందించబోయే అద్భుతమైన సంగీత అనుభూతి గురించి ఆమె ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తరతరాల సంగీతాన్ని ఒకే వేదికపై ప్రేక్షకులకు అందించే ఈ ప్రత్యేక కాన్సర్ట్‌లో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. "టైమ్‌లెస్" ద్వారా స్వర్ణయుగంలోని చిరస్మరణీయ గీతాలతో పాటు నేటి ప్రేక్షకులు




అభిమానించే మెలోడీలను కూడా అందించనున్నట్లు తెలిపారు. కాన్సర్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, అమెరికా, భారతదేశంలో భారీ స్థాయి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన వేదం ఆర్ట్స్ సంస్థ హైదరాబాద్‌లో తమ ప్రతిష్టాత్మక కార్యక్రమంగా "టైమ్‌లెస్ విత్ సునీత ఉపద్రష్ట"ను తీసుకురావడం గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు సంగీత ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందిన స్వరాలలో ఒకరిగా సునీతకు ఉన్న ప్రత్యేక స్థానంతో ఈ అనుబంధం తమకు ఎంతో విశేషమని తెలిపారు. సంగీతం, జ్ఞాపకాలు, భావోద్వేగాలను ఒకే వేదికపైకి తీసుకురానున్న ఈ కాన్సర్ట్ హైదరాబాద్‌లో అత్యంత గుర్తుండిపోయే సంగీత సాయంత్రాలలో ఒకటిగా నిలవనుంది. "టైమ్‌లెస్ విత్ సునీత ఉపద్రష్ట" కాన్సర్ట్ టికెట్లు ప్రస్తుతం బుక్ మై షో లో అందుబాటులో ఉన్నాయి. ఈ సమావేశంలో ప్రముఖ గాయకుడు శ్రీ కృష్ణ, ధనుంజయ్ పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అటవీ శాఖ పెద్ద తలలు

-రూ.3.5 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ భద్రాచలం ఎఫ్ డి ఓ, డి ఆర్ ఓ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 07:

భద్రాచలం అటవీ శాఖలో అవినీతి బాగోతం బట్టబయలైంది. భారీ లంచం తీసుకుంటూ ఇద్దరు ఉన్నతాధికారులు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఘటన జిల్లాలో సంచలనం రేపుతోంది. భద్రాచలం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్‌డీఓ) సుజాత, చర్ల ఇన్‌చార్జి డీఆర్‌ఓ కృష్ణయ్యలను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అదుపులోకి తీసుకున్నారు. చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా కొన్ని చెట్లు తొలగించారనే అంశంపై కేసు నమోదు చేయకుండా ఉండేందుకు సంబంధిత కాంట్రాక్టర్ నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మొదటి విడతగా రూ.3.5 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ నేతృత్వంలోని బృందం దాడి చేసి అధికారులను పట్టుకుంది. భద్రాచలం అటవీ శాఖ కార్యాలయంలోనే ఈ ట్రాప్ నిర్వహించినట్లు తెలుస్తోంది. లంచం నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, అధికారుల ఇళ్లతో పాటు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో అటవీ శాఖలో అవినీతి వ్యవహారాలు మరోసారి



వెలుగులోకి వచ్చాయి.ఇటీవల కూడా అటవీ శాఖకు చెందిన పలువురు అధికారులు లంచాల వ్యవహారాల్లో ఏసీబీకి చిక్కిన ఘటనలు చోటుచేసుకోవడంతో శాఖలో అవినీతి వేళ్లూనుకుపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## బంగారం ధరలు

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,53,000 | 10gms |
| 22 kt | ₹ | 1,40,250 | 10gms |
| SILVER | ₹ | 2,64,900 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# 'వైన్స్' సిండికేట్ దందా.. వినియోగదారుల ఆందోళన

- బెల్ట్ షాపులకే మద్యం కేటాయింపు.. సామాన్యులకు తప్పని తిప్పలు
- కూల్ బీర్ల కోసం కటకట.. నిలదీస్తే యజమాని దురుసు ప్రవర్తన
- మణికంఠ వైన్స్‌కు తాళం వేసిన వినియోగదారులు




చారకొండ, మే 07:

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండల కేంద్రంలో మద్యం విక్రయాల తీరు వివాదాస్పదంగా మారింది. వైన్స్ యజమానులు సిండికేట్‌గా మారి సామాన్య వినియోగదారులకు ఇబ్బంది కల్గిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక వైన్స్‌ను కేవలం బెల్ట్ షాపులకే పరిమితం చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం వైన్స్‌కు తాళం వేశారు.

**అసలేం జరిగిందంటే..**

మండల కేంద్రంలో రెండు వైన్స్‌లు ఉన్నప్పటికీ, యజమానులు కుమ్మక్కై సిండికేట్ గా మారి ఒకే చోట విక్రయాలు జరుపుతున్నారు. రెండో వైన్స్ నుండి కేవలం గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మాత్రమే స్టాక్ తరలిస్తున్నారు. ప్రస్తుతం ఎండలు ముదురుతుండటంతో బీర్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. అయితే, ఒక్క షాపులోనే అమ్మకాలు సాగిస్తుండటంతో కూల్ బీర్ల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, దీంతో అధిక ధరలు వెచ్చించి బెల్టు దుకాణాలలో కొనుగోలు చేయాల్సి వస్తుందని వినియోగదారులు మండిపడుతున్నారు.

**యజమాని తీరుపై ఆగ్రహం..**

నిబంధనల ప్రకారం రెండు వైన్స్ లలో మద్యం విక్రయించాలని కేవలం ఒక వైన్స్ లో రిటైల్ గా మరొక వైన్స్ లో బెల్టు దుకాణాలకు విక్రయిస్తున్నారని.. ఎందుకు రెండు వైన్స్ లలో బీర్లు విక్రయించడం లేదని సిబ్బందిని స్థానికులు ప్రశ్నించగా, వారు యజమానితో మాట్లాడాలని సూచించారు. వినియోగదారులు యజమానితో ఫోన్లో మాట్లాడగా సమస్యను పరిష్కరించాల్సింది పోయి వారిపై దురుసుగా ప్రవర్తించడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మణికంఠ వైన్స్ కు తాళం వేసి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వినియోగదారులతో మాట్లాడి ఏదైనా ఫిర్యాదు ఉంటే చట్టపరంగా వెళ్లాలని, షాపులు మూయించడం సరికాదని సూచించి సిబ్బందితో తాళాలు తీయించారు. అనంతరం పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, సిండికేట్ దందాను అరికట్టి, సామాన్య వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కత్తి కార్తీక

దుబ్బాక, మే07

అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన గొల్ల యాదగిరి తల్లి గొల్ల భూమవ్వ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తడకపల్లి రజిత కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవి, కర్ణాకర్, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర కాంగ్రెస్ నాయకులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ కు ( SUD A) చైర్మన్ పదవికి శుభాకాంక్షలు



తెహెల్కా న్యూస్: మే7

కాంగ్రెస్ పార్టీకి దీర్ఘకాలంగా అంకితభావంతో సేవలు అందిస్తూ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి నమ్మినబంటుగా నిలిచిన సీనియర్ నాయకుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కు తెలంగాణ ప్రభుత్వం SUDA చైర్మన్ పదవిని అప్పగించింది.దఈ సందర్భంగా ఖమ్మంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పారుపల్లి విజయకుమార్, రంగా శ్రీనివాసరావు, కరివేద సుధాకర్ తదితరులు దుర్గాప్రసాద్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, విశ్వాసానికి ఇది తగిన గౌరవమని నాయకులు అభినందనలు తెలిపారు.

## మధిర 21వ డివిజన్ కౌన్సిలర్ రంగా రూప పువాళ్ళ దుర్గా ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు



తెహెల్కా న్యూస్: మే7

ఖమ్మం సుడా చైర్మన్ గా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..ని సుడా చైర్మన్ గా నియమితులైనందుకు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు మధిర మున్సిపాలిటీ 21వ డివిజన్ కౌన్సిలర్ రంగా రూప– శ్రీనివాస్ తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..పదేళ్ళ పాటు ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగాపనిచేసిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అందరి అభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడనితెలిపారు. పార్టీ పట్లనిబద్ధతతో, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసిన వారికి ఈ పదవి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఖమ్మం పట్టణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారినాయకత్వంలో సుడా మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మరోసారి వారికిహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మధిర పట్టణంలో 14 వ డివిజన్ కౌన్సిలర్ శ్రీ పాల శెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు



తెహెల్కా న్యూస్: మే7

14వ డివిజన్లో ఆరోగ్యశాఖ ఖమ్మం జిల్లా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ శిబిరంలో కౌన్సిలర్ శ్రీపాలశెట్టి వెంకట్రావు ఏఎన్ఎం వై లక్ష్మి ఏఎన్ఎం సావిత్రి ఆశా వర్కర్ నాగమణి ఎండి ముంతాజ్ అజ మున్నిసా పాల్గొని వార్డులో ఉన్న సభ్యులకి బిపి షుగర్ టెస్ట్ లు చేసి మందులు పంచడం జరిగింది మరియు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇవ్వటం జరిగింది ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎన్ఎంలు సూచించడం జరిగింది

## సింగల్ విండో సొసైటీ కమిటీ పునర్నిర్మాణం



తెహెల్కా న్యూస్: మే 7 కొల్లాపూర్ :

గత ఐదు నెలల క్రితం సింగల్ విండో కమిటీలను తమ కాల పరిమితి దాటడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. సొసైటీ కమిటీలు తిరిగి ఎన్నికలు జరిగేంతవరకు ఉన్న సొసైటీల చేతనే పాలన వ్యవహారాలు జరగాలని కోర్టు కు పోవడంతో, కోర్టు పాత సొసైటీలనే కొనసాగించాలని తీర్పు ఇచ్చింది.దీంతో గురువారం కొల్లాపూర్ సింగల్ విండోలో పాత కమిటీలు తమ బాధ్యతలను స్వీకరించాయి.

# రైతులుపంటలు అవశేషాలను కాల్చవద్దు

మధిర రూరల్ సీఐ .డీ. మధు

తెహెల్కా న్యూస్: మే7



రైతులు పంటల అవశేషాలను కాల్చడం ద్వారా మంటలు విస్తరించి ప్రమాదాలకు పంటలు నష్టాలకు దారి తీసే అవకాశం ఉందని, అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలని మధిర రూరల్ సిఐ మదు రైతులను కోరారు. గురువారం తన కార్యాలయంలో బోనకల్ మధిర రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓ లతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పంటలు కోతలు అయిపోయిన తర్వాత మిగిలిన అవశేషాలను కాల్చేందుకు ఎక్కువగా ప్రయత్నిస్తుంటారు అనిఅన్నారు.దీని వలన సమీపపొలాలలోని పంటలకు మంటలు విస్తరించే అవకాశం ఉందని అన్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సీఐ మధు తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. సర్కిల్ పరిధిలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చు తున్న ఘటనలు తరచుగా వెలుగుచూస్తున్నాయని అన్నారు. పంట అవశేషాలను కాల్చినప్పుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రో జన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే, దహనం వల్ల నేలలోని సేంద్రి య కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపో తుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధార పడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశు గ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధ తులు అనుస రించడం వంటి ప్రత్యామ్నా యాలను అవలంబించాలని ఆయన రైతులను కోరారు. పంటల అవశేషాలను కాల్చే చర్యలను నిలువరించేందుకు రైతులకు అవగాహన కల్పించే దిశగా పోలీస్ శాఖ ద్వారా చర్యలు చేపడుతున్నామని సీఐ తెలిపారు.

# ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం.. మోడీ పాలనకు నిదర్శనం

తెహెల్కా న్యూస్: మే7



ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ చేర్యాల పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దులు అధ్యక్షతన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ, ఈ నెల 10వ తేదీన పేరెడ్ గ్రౌండ్ లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. చేర్యాల పట్టణంలోని అన్ని వార్డుల నుంచి భారీ జన సమీకరణ చేసి హైదరాబాద్‌కు తరలించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టారని, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత ఆయనకేనని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన వెస్ట్ బెంగాల్ , అస్సాం మరియు పాండిచ్చేరి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం మోదీ పాలనపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయపథంలో సాగుతోందని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పార్టీ బలపడుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, జిల్లా కార్యదర్శి కాసెట్టి పండు, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి కాటన్ సురేందర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఉట్లపల్లి సురేష్, ఎండి షాదుల్లా, బింగి శ్రీనివాస్, ఇప్పకాయల సత్యనారాయణ, బుధారి రవి, ఎండబట్ల కృష్ణ, వేములవాడ హరికృష్ణ, బూరగొని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు జాప్యంపై రోడ్డెక్కిన రైతులు

# సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

-కలెక్టర్ ఆదేశించినా..చర్యలు శూన్యం

-వడ్లు, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్

చేర్యాల : తెహెల్కా న్యూస్: మే7



వడ్లు, మొక్కజొన్నల కొనుగోళ్లలో జాప్యం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల వ్యవసాయ మార్కెట్ ఎదుట జాతీయ రహదారిపై రైతులతో కలిసి గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ ఆందోళనతో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్ ఘటనాస్థలికి చేరుకొని తహసీల్దార్ దిలీప్ నాయక్‌తో మాట్లాడి కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్మకానికి మార్కెట్ యార్డుకు తీసుకొచ్చినప్పటికీ, గత 20 రోజుల నుంచి నెలరోజుల వరకు కొనుగోళు సాగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నా గన్ని సంచులు, తాలు పట్టే యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ యంత్రాలను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. గంటకు రూ.1000 వరకు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. గన్ని సంచులు కూడా మార్కెట్‌లో అందుబాటులో లేక రైతులే బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని వివర్శించారు. మార్కెట్ యార్డులో జల్లి మిషన్లు, త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పరదాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సూచిస్తున్నప్పటికీ కింది స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే కొనుగోళ్లను పూర్తి చేయాలని, లేకపోతే రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు సుంకోజు రజిత, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సుదర్శన్, తిగుళ్ల కనకయ్య, బింగి పోషయ్య, కర్రె పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సరిత తిరుపతయ్య

ధర్మఘంట మే7 గద్వాల:ం



జోగులాంబ గద్వాల జిల్లాలో గురువారం తమ పర్యటనలో భాగంగా వెళ్తున్న క్రమంలో జమ్మి చెడు గ్రామం సమీపంలో ఒక ప్రమాదం చోటు చేసుకుంది. జల్లాపురం గ్రామానికి చెందిన భార్యాభర్తలు గద్వాల నుండి కర్నూల్ వెళ్లే మార్గమధ్యలో అకస్మికంగా కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి భార్యాభర్తలు కింద పడడం జరిగింది. ఇదే సమయంలో ఆ మార్గం లో వెళ్తున్న గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య ప్రమాదాన్ని గమనించిన వెంటనే తమ కారును ఆపి రోడ్డుపై పడి ఉన్న భార్యాభర్తల వద్దకు వెళ్లి పరామర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పడమే కాకుండా, తక్షణమే ప్రథమ చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు.బాధితులను సమీపంలో ఉన్న హాస్పిటల్ కి తరలించారు.ఒక ప్రజా నాయకురాలిగా తమ బిజీ షెడ్యూల్ లోను సాటి మనుషుల పట్ల ఈ చొరవ మానవత్వం ఎంతగానో ఆకట్టుకుంది. బాధితులకు తక్షణ సహాయం చేసినందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు

# ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్‌కు భారీ ఆఫర్

-పాట్ కమిన్స్‌కు రూ.113 కోట్ల భారీ ఆఫర్.. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు క్రికెట్ ఆస్ట్రేలియా చెక్!
-దేశం తరఫున ఆడేందుకు సుమారు రూ.113 కోట్ల కాంట్రాక్ట్
-ఫ్రాంచైజీ లీగ్స్ ఆఫర్ల నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయం
-ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ కెప్టెన్‌గా జట్టుకు అగ్రస్థానం
-పంజాబ్‌పై విజయం అనంతరం జట్టు ప్రదర్శనపై కమిన్స్ ప్రశంసలు




ఆస్ట్రేలియా టెస్ట్, వన్డే కెప్టెన్ పాట్ కమిన్స్‌ను తమతోనే అట్టిపెట్టుకునేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) కనీవినీ ఎరుగని రీతిలో భారీ కాంట్రాక్ట్‌ను ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌కు ప్రాధాన్యతనిస్తూ, దేశం తరఫున ఆడేందుకు గాను కమిన్స్‌కు మూడేళ్ల కాలానికి 12 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 113 కోట్లు) దీర్ఘకాలిక ఒప్పందాన్ని ఆఫర్ చేసినట్లు సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ తన కథనంలో పేర్కొంది. దీని ప్రకారం కమిన్స్ ఏడాదికి 4 మిలియన్ డాలర్లు సంపాదించనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా తమ ఫ్రాంచైజీ తరఫున టీ20 లీగ్స్‌లో ఆడేందుకు గాను, ఓ ఐపీఎల్ ఫ్రాంచైజీ సుమారు 10 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల (సుమారు రూ.62.22కోట్లు) ఆఫర్ ఇచ్చిందన్న వార్తల నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం కమిన్స్ ఆడే మ్యాచ్‌ల సంఖ్యతో సంబంధం లేకుండా ఈ భారీ మొత్తం అందుతుంది. ఈ విషయంపై క్రికెట్ ఆస్ట్రేలియా హెడ్ ఆఫ్ క్రికెట్ జేమ్స్ ఆల్సాప్ మాట్లాడుతూ.. "కమిన్స్ వంటి అగ్రశేణి ఆటగాళ్లకు దీర్ఘకాలిక భద్రత కల్పించడం మా బాధ్యత. పాట్, జోష్ హేజిల్‌వుడ్ వంటి మల్టీ-ఫార్మాట్ ప్లేయర్లకు మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. వారిని ఆస్ట్రేలియా క్రికెట్‌కు కట్టుబడి ఉండేలా చూడటం మా ప్రధాన లక్ష్యం" అని వివరించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో కమిన్స్ భవిష్యత్తుపై ఇలాంటి చర్చ జరుగుతుండగానే, ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా అద్భుతంగా రాణిస్తున్నాడు. నిన్న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సన్‌రైజర్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో అద్భుత బౌలింగ్‌తో రాణించిన కమిన్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. విజయం అనంతరం కమిన్స్ మాట్లాడుతూ.. "మా ప్రదర్శన చాలా సమర్థవంతంగా ఉంది. బ్యాటర్లు అద్భుతమైన స్కోరు అందించారు. పంజాబ్ వంటి బలమైన జట్టుపై రెండోసారి బౌలింగ్ చేసి గెలవడం సులభం కాదు. కానీ మా బౌలర్లు చాలా చక్కగా రాణించారు" అని జట్టును ప్రశంసించాడు.

# ఆర్సీబీతో కీలక మ్యాచ్‌కు ముందు జట్టులో కెప్టెన్సీ సంక్షోభం


-ముంబై ఇండియన్స్‌కు డబుల్ షాక్.. కెప్టెన్, వైస్ కెప్టెన్ దూరం!
-పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్
-మిగిలిన నాలుగు మ్యాచ్‌లు గెలిస్తేనే ప్లే ఆఫ్స్ ఆశలు
-పాండ్యా, సూర్య అందుబాటులో లేకుంటే రోహిత్‌కు కెప్టెన్సీ?




ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ ఆశలు నిలబెట్టుకోవడానికి తీవ్రంగా పోరాడుతున్న ముంబై ఇండియన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో నిలిచి కష్టాల్లో ఉన్న జట్టుకు ఇప్పుడు కెప్టెన్సీ సంక్షోభం పట్టుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరగనున్న కీలక మ్యాచ్ కోసం రాయ్‌పూర్‌కు వెళ్లిన జట్టు మొదటి బృందంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా, స్టాండ్-ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.
వెన్నునొప్పితో బాధపడుతున్న హార్దిక్ పాండ్యా, లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన గత మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు మే 10న ఆర్సీబీతో జరగనున్న చావో రేవో మ్యాచ్‌కు కూడా అతను అందుబాటులో ఉండటంపై సందేహాలు నెలకొన్నాయి. ముంబై నుంచి రాయ్‌పూర్‌కు వెళ్లిన తొలి బృందంలో హార్దిక్ లేడు. మరోవైపు, గత మ్యాచ్‌లో జట్టును నడిపించిన సూర్యకుమార్ యాదవ్ కూడా తొలి బృందంలో ప్రయాణించలేదు.
ఈ పరిస్థితుల్లో ఒకవేళ హార్దిక్, సూర్యకుమార్ ఇద్దరూ అందుబాటులో లేకపోతే, ఆర్సీబీతో మ్యాచ్‌కు రోహిత్ శర్మ మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడా? అనే చర్చ మొదలైంది. రోహిత్ శర్మ ఇప్పటికే తొలి బృందంతో పాటు రాయ్‌పూర్‌కు చేరుకున్నాడు. అయితే, మ్యాచ్‌కు ఇంకా సమయం ఉండటం, ముంబై-రాయ్‌పూర్ మధ్య విమాన సర్వీసులు తక్కువగా ఉండటంతో ఆటగాళ్లు వేర్వేరు బృందాలుగా వెళ్తున్నారని జట్టు వర్గాలు చెబుతున్నాయి.
ఈ సీజన్‌లో ఇప్పటివరకు 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలు సాధించి, 6 పాయింట్లతో ఉన్న ముంబై.. ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే మిగిలిన నాలుగు మ్యాచ్‌లలోనూ తప్పక గెలవాలి. హార్దిక్ గాయంపై ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ మాట్లాడుతూ "అతడికి వెన్నునొప్పి ఉందని ఈ మధ్యాహ్నమే నాకు తెలిసింది. గాయం తీవ్రతపై నాకు పూర్తి సమాచారం లేదు. కానీ, త్వరలోనే అతను మాతో కలుస్తాడని ఆశిస్తున్నాను" అని వివరించాడు.

# ప్రపంచంలోనే ఒక కమర్షియల్ స్మార్ట్‌వాచ్ ఈ ఘనత సాధించడం ఇదే తొలిసారి

-శాంసంగ్ సంచలన ఆవిష్కరణ... కళ్లు తిరగడాన్ని ముందే పసిగట్టే గెలాక్సీ వాచ్
-శాంసంగ్, కొరియా ఆసుపత్రి సంయుక్త పరిశోధనలో కీలక పురోగతి
-స్పృహ కోల్పోవడానికి 5 నిమిషాల ముందే 84 శాతం కచ్చితత్వంతో హెచ్చరిక
-వైద్య రంగంలో పోస్ట్-కేర్ నుంచి ప్రివెంటివ్ కేర్‌కు మార్పు అని తెలిపిన శాంసంగ్








ఆరోగ్య సాంకేతిక పరిజ్ఞాన రంగంలో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సరికొత్త మైలురాయిని అధిగమించింది. ప్రపంచంలోనే తొలిసారిగా, తమ గెలాక్సీ వాచ్‌ను ఉపయోగించి వాసోవేగల్ సిన్‌కోప్ (వి.వి.ఎస్) లేదా ఆకస్మికంగా కళ్లు తిరిగి పడిపోయి స్పృహ కోల్పోయే సమస్యను అత్యంత కచ్చితత్వంతో ముందుగానే గుర్తించగలమని ఆ సంస్థ ప్రకటించింది. దక్షిణ కొరియాలోని చుంగ్-ఆంగ్ యూనివర్సిటీ గ్వాంగ్‌మయాంగ్ హాస్పిటల్‌తో కలిసి నిర్వహించిన క్లినికల్ అధ్యయనంలో ఈ విజయం సాధించినట్లు మే 7న వెల్లడించింది. ఈ పరిశోధన వివరాలు ప్రతిష్ఠాత్మక 'యూరోపియన్ హార్ట్ జర్నల్ -- డిజిటల్ హెల్త్'లో ప్రచురితమయ్యాయి.

**ఏమిటీ వాసోవేగల్ సిన్‌కోప్?**

అధిక ఒత్తిడి లేదా ఇతర కారణాల వల్ల గుండె స్పందనల రేటు, రక్తపోటు ఒక్కసారిగా పడిపోయినప్పుడు మెదడుకు రక్త ప్రసరణ తగ్గి తాత్కాలికంగా స్పృహ కోల్పోవడాన్ని వాసోవేగల్ సిన్‌కోప్ అంటారు. సాధారణంగా ఇది ప్రాణాంతకం కానప్పటికీ, అకస్మాత్తుగా కింద పడిపోవడం వల్ల తలకు తీవ్ర గాయాలు కావడం, ఎముకలు విరగడం వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా జీవితకాలంలో దాదాపు 40 శాతం మంది ఈ సమస్యను ఎదుర్కొంటారని, వీరిలో మూడింట ఒక వంతు మందికి ఇది పదేపదే పునరావృతమవుతుందని అంచనా. ఈ నేపథ్యంలో ముందస్తు హెచ్చరిక ఎంతో కీలకం.

**అధ్యయనం ఎలా జరిగింది?**




ఈ పరిశోధన కోసం వి.వి.ఎస్ లక్షణాలు ఉన్న 132 మంది రోగులపై ఇండ్యూస్డ్ ఫెయింటింగ్ (ప్రేరేపిత మూర్ఛ) పరీక్షలు నిర్వహించారు. ఈ సమయంలో గెలాక్సీ వాచ్‌లోని ఫోటోప్లెతిస్మోగ్రఫీ (PPG) సెన్సార్ ద్వారా వారి హార్ట్ రేట్ వేరియబిలిటీ (HRV) డేటాను నిరంతరం సేకరించారు. అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) అల్గారిథమ్‌తో ఈ డేటాను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో, రోగి స్పృహ కోల్పోవడానికి 5 నిమిషాల ముందు 84.6 శాతం కచ్చితత్వంతో ముందస్తు హెచ్చరిక ఇవ్వగలమని ఫలితాలు రుజువు చేశాయి.
ఈ విజయంపై చుంగ్-ఆంగ్ యూనివర్సిటీ హాస్పిటల్ కార్డియాలజీ విభాగం ప్రొఫెసర్ జున్‌హ్వాన్ చో మాట్లాడుతూ.. "ముందస్తు హెచ్చరిక అందడం వల్ల రోగులు వెంటనే సురక్షితమైన ప్రదేశానికి వెళ్లడానికి లేదా సహాయం కోరడానికి సమయం దొరుకుతుంది. దీనివల్ల ప్రమాదవశాత్తు జరిగే గాయాలను గణనీయంగా తగ్గించవచ్చు" అని వివరించారు.
శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (R&D) గ్రూప్ హెడ్ జాంగ్‌మిన్ చోయి మాట్లాడుతూ, "ఈ అధ్యయనం ఆరోగ్య సంరక్షణను 'పోస్ట్-కేర్' (జరిగాక తీసుకునే జాగ్రత్త) నుంచి 'ప్రివెంటివ్ కేర్' (ముందుజాగ్రత్త) వైపు మార్చడంలో వేరబుల్ టెక్నాలజీ పాత్రకు నిదర్శనం. మా వినియోగదారులు ఆరోగ్యకరమైన జీవితం గడిపేందుకు అవసరమైన సాంకేతికతను అందించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. ఈ విజయంతో డిజిటల్ హెల్త్ రంగంలో తమ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంటామని, వ్యక్తిగతీకరించిన నివారణ ఆరోగ్య పరిష్కారాలను వేగవంతం చేస్తామని శాంసంగ్ పేర్కొంది.

# బీజేపీ నేతతో గంగూలీ భేటీ.. దాదా పొలిటికల్ ఎంట్రీ?

-బెంగాల్ లో బీజేపీ ఘన విజయం
-గంగూలీతో సుదీర్ఘంగా భేటీ అయిన బీజేపీ నేత పాఠక్
-దాదాను పార్టీలోకి ఆహ్వానించినట్టు సమాచారం



పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో గత 15 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అత్యంత కీలకమైన మార్పులు చోటుచేసుకుంటున్న తరుణంలో, 'బెంగాల్ టైగర్' సౌరవ్ గంగూలీ బీజేపీ నేత పీఎన్ పాఠక్‌తో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. రాష్ట్రంలో మమతా బెనర్జీ ప్రభుత్వం ఓటమి చెంది, బీజేపీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో గంగూలీ నివాసంలో జరిగిన ఈ సుదీర్ఘ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. సౌరవ్ గంగూలీ నివాసంలో పీఎన్ పాఠక్ సుమారు రెండు గంటలకు పైగా గడపడం కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమే కాదని, దీని వెనుక బలమైన రాజకీయ కారణాలు ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. టీఎంసీ, బీజేపీల మధ్య పోరాటం ముగిసి, బీజేపీ అధికార బాధ్యతలు చేపట్టబోతున్న వేళ, బెంగాల్‌లో అత్యంత ప్రజాదరణ ఉన్న గంగూలీని పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా తమ పట్టును మరింత బలపరుచుకోవాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ గంగూలీ రాజకీయ అరంగేట్రంపై పలుమార్లు చర్చలు జరిగినప్పటికీ, ఆయన క్రీడారంగానికే పరిమితమయ్యారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో, గంగూలీ పార్టీలోకి వస్తే బాగుంటుందని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి గంగూలీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో వేచి చూడాలి.

# ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల్లో జోరు

-ఏప్రిల్‌లో 75.14 శాతం పెరిగిన అమ్మకాలు




న్యూఢిల్లీ: ఈ ఏప్రిల్ నెలలో దేశవ్యాప్తంగా 23,506 ప్యాసింజర్ ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. ఇవి గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 13,421 యూనిట్లతో పోలిస్తే 75.14 శాతం అధికమని ఆటోమొబైల్ డీలర్ల సంఘం ఫాడా వెల్లడించింది. కాగా, ఈ విభాగంలో 8,543 యూనిట్ల విక్రయాలతో (77.17 శాతం వృద్ధి) టాటా మోటార్స్ మార్కెట్ లీడర్‌గా నిలిచి తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. 5,413 యూనిట్ల విక్రయాలతో 63.98 శాతం వృద్ధిని సాధించి మహీంద్రా అండ్ మహీంద్రా రెండో స్థానంలో నిలువగా.. జేఎ?సడబ్ల్యూ ఎంజీ మోటార్స్ ఇండియా 3,777 యూనిట్ల (32.54 శాతం వృద్ధి)తో మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఎలక్ట్రిక్ ద్విచక్ర విభాగంలోనూ ఇదే జోరు కన్పించింది. ఏప్రిల్‌లో ఈ విభాగం మొత్తం 1,48,740 యూనిట్ల అమ్మకాలతో 60.73 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# విమ్టా లాబ్స్ లాభం రూ.21.1 కోట్లు



హైదరాబాద్ ( బిజినెస్): విమ్టా లాబ్స్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో రూ.112 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.21.1 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.96.1 కోట్ల ఆదాయంపై రూ.18.3 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. లాభాల వృద్ధి నేపథ్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.2 డివిడెండ్‌ను కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది. కాగా ఐదేళ్ల కాలానికి కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా డాక్టర్ ఎస్‌పీ వాసిరెడ్డి పునర్నియామకానికి బోర్డు సిఫారసు చేసింది.

# లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జంటగా 'సతీ లీలావతి'

-భార్య కొత్త చిత్రంపై వరుణ్ తేజ్ ప్రశంసలు..
'సతీ లీలావతి' అద్భుతమన్న మెగా ప్రిన్స్
-పెళ్లి తర్వాత లావణ్య నటించిన తొలి చిత్రం
-'సతీ లీలావతి' ఒక ఫన్ రైడ్ అంటూ వరుణ్ తేజ్ రివ్యూ
-రేపు (మే 8) ప్రేక్షకుల ముందుకు వస్తున్న చిత్రం




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, తన భార్య, నటి లావణ్య త్రిపాఠి నటించిన కొత్త చిత్రం 'సతీ లీలావతి'పై ప్రశంసల వర్షం కురిపించారు. పెళ్లి తర్వాత లావణ్య నటిస్తున్న తొలి చిత్రమిది. మే 8న (శుక్రవారం) సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, వరుణ్ తేజ్ సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

"సతీ లీలావతి సినిమాను బాగా ఎంజాయ్ చేశాను. అద్భుతమైన కథనంతో, చక్కటి నటనతో సరదాగా సాగిపోయింది. ముఖ్యంగా కామెడీ సన్నివేశాలు బాగా ఆకట్టుకున్నాయి. రేపటి నుంచి థియేటర్లలో ప్రేక్షకులు ఈ సినిమాను తప్పకుండా ఆస్వాదిస్తారు," అని వరుణ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఇదే క్రమంలో తన భార్య లావణ్యను ఉద్దేశిస్తూ ఓ ఎమోషనల్ నోట్ కూడా రాశారు. "ఈ సినిమా నిర్మాణ సమయంలో నువ్వు ఎంత కష్టపడ్డావో నాకు వ్యక్తిగతంగా తెలుసు. నిన్ను చూసి ఎప్పుడూ గర్వపడతాను. చిత్ర బృందం మొత్తానికి నా అభినందనలు, శుభాకాంక్షలు," అని వరుణ్ తెలిపారు.

తాతినేని సత్య దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో దేవ్ మోహన్ హీరోగా నటించారు. నరేశ్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.

# డ్రైవర్ లేని ట్యాక్సీలో ప్రయాణించిన నటి మీనా

-డ్రైవర్ లెస్ కారులో మీనా షికార్లు
-ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో షేర్ చేసిన వైనం
-త్వరలో దృశ్యం 3 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు
-ఈసారి భయపడిపోతున్న జార్జ్ కుట్టిగా మోహన్‌లాల్
-మే 21న సినిమా విడుదల కానున్నట్లు ప్రకటన

ప్రముఖ నటి మీనా డ్రైవర్ లేని ట్యాక్సీలో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ప్రయాణానికి సంబంధించిన వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేయగా, అది ఇప్పుడు వైరల్‌గా మారింది. "మీకు నా డ్రైవర్‌ను పరిచయం చేయనా?" అని మీనా ప్రశ్నించడం... ఆ తర్వాత కెమెరాను డ్రైవర్ సీటు వైపు తిప్పగా, అది ఖాళీగా కనిపించడం... "ఇది డ్రైవర్‌లెస్ ట్యాక్సీ" అని ఆమె నవ్వుతూ చెప్పడం ఆ వీడియోలో చూడొచ్చు. "టెక్నాలజీని నమ్మి, ఈ దృశ్యాన్ని ఆస్వాదిస్తున్నాను" అని ఈ పోస్ట్‌కు ఆమె క్యాప్షన్ జోడించారు.

ఈ అనుభవం ఆమెకు ఎక్కడ ఎదురైందనేది స్పష్టంగా తెలియకపోయినా, ఇది అమెరికాలో జరిగి ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



ఇక సినిమాల విషయానికొస్తే, మీనా ప్రస్తుతం మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ సరసన 'దృశ్యం 3'లో నటిస్తున్నారు. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. జార్జ్ కుట్టి (మోహన్‌లాల్) పాత్ర ఈసారి భయంతో, ఆందోళనతో కనిపించడం గమనార్హం. "నా ఈ పోరాటం నేను పుట్టినప్పుడే మొదలైంది. ఇప్పుడు నాకు భయంగా ఉంది సార్" అని దేవుడితో చెప్పుకుంటున్న డైలాగ్‌లు ఉత్కంఠ రేపుతున్నాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు U/A 13+ సర్టిఫికేట్ జారీ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2న విడుదల కావాల్సిన ఈ సినిమా, గల్ఫ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా వాయిదా పడింది. మే 21న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# తమిళనాట నటుడు విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ఘన విజయం

-సినిమా నుంచి అధికారం దాకా.. దక్షిణాది హీరోల పొలిటికల్ జర్నీ ఇదిగో!
-ఎంజీఆర్, ఎన్టీఆర్ తర్వాత సొంత పార్టీతో భారీ విజయం సాధించిన నటుడిగా విజయ్
-గతంలో విజయకాంత్, కమల్ హాసన్, చిరంజీవి వంటి నటుల పార్టీల ప్రస్థానం
-దక్షిణాది రాజకీయాల్లో సినిమా నటులు పార్టీలు స్థాపించడం ఒక ప్రత్యేక ట్రెండ్
-పవన్ కల్యాణ్ జనసేన 2024 ఎన్నికల్లో కీలక శక్తిగా ఆవిర్భావం

దక్షిణాది రాజకీయాలకు, వెండితెరకు విడదీయరాని బంధం ఉంది. ఇక్కడి సినిమా హీరోలు సులభంగా ప్రజా నాయకులుగా మారి, అశేష అభిమానులను అనుచరులుగా మార్చుకుని రాజకీయాల్లో తమదైన ముద్ర వేయడం దశాబ్దాలుగా చూస్తున్నాం. ఈ ట్రెండ్‌ను మరోసారి నిజం చేస్తూ, తమిళనాట నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ సంచలన విజయం సాధించింది. రెండేళ్ల క్రితం ఆవిర్భవించిన ఈ పార్టీ, రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు శ్రీకారం చుట్టింది.

**ద్రావిడ కోటను బద్దలుకొట్టిన విజయ్**

మొత్తం 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో, టీవీకే ఏకంగా 108 సీట్లు కైవసం చేసుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. 34.9 శాతం ఓట్లు సాధించి, గత 50 ఏళ్లుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ద్రవిడ పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకేల ద్విముఖ ఆధిపత్యానికి గండికొట్టింది. ఈ ఎన్నికల దెబ్బకు అధికార డీఎంకే కూటమి 73 సీట్లకే పరిమితం కాగా, ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ సైతం తన సొంత నియోజకవర్గమైన కొలత్తూరులో టీవీకే అభ్యర్థి చేతిలో ఓటమి పాలవడం గమనార్హం. మరోవైపు, ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే కేవలం 53 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. విజయ్ విజయం, దక్షిణాదిలో నటులు రాజకీయాల్లోకి వస్తే ఫలితాలు ఎలా ఉంటాయో మరోసారి రుజువు చేసింది.

**ఎంజీఆర్, ఎన్టీఆర్ వేసిన బాట**



ఈ ట్రెండ్‌కు తమిళనాట ఆద్యుడు, దివంగత ఎం.జీ. రామచంద్రన్ (ఎంజీఆర్). 1972లో ఆయన అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (అన్నాడీంఎకే) పార్టీని స్థాపించి, కేవలం ఐదేళ్లలో 1977లో అధికారాన్ని చేజిక్కించుకుని ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన మరణం తర్వాత, ఆయన రాజకీయ వారసురాలిగా జె. జయలలిత పార్టీని నడిపించి, తమిళనాడు రాజకీయాల్లో 'అమ్మ'గా చెరగని ముద్ర వేశారు.



ఇదే స్ఫూర్తితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) అద్భుతం సృష్టించారు. 1982 మార్చిలో తెలుగు దేశం పార్టీ (టీడీపీ) స్థాపించి, కేవలం 9 నెలల వ్యవధిలోనే 1983 ఎన్నికల్లో 201 స్థానాలు గెలిచి కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యానికి తెరదించారు. 46 శాతం ఓట్లతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగు రాజకీయాల్లో అత్యంత విజయవంతమైన నటుడు-రాజకీయ నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారు.

**మిశ్రమ ఫలితాలు**

అయితే, రాజకీయాల్లోకి వచ్చిన ప్రతి నటుడూ ఎంజీఆర్, ఎన్టీఆర్, విజయ్ స్థాయిలో విజయం సాధించలేదు. తమిళనాడులో నటుడు విజయకాంత్ 2005లో 'దేశీయ ముర్పోక్కు ద్రావిడ కళగం' (డీఎండీకే) పార్టీ స్థాపించి, 2006లో 8.4 శాతం ఓట్లతో ఒక్క సీటు గెలిచారు. ఆ తర్వాత క్రమంగా ప్రభావం కోల్పోయారు. మరో స్టార్ హీరో కమల్ హాసన్ 2018లో 'మక్కళ్ నీది మయ్యం' ప్రారంభించినా, ఇప్పటికీ ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలవలేకపోయారు.

ఆంధ్రప్రదేశ్‌లో మెగాస్టార్ చిరంజీవి 2008లో 'ప్రజా రాజ్యం పార్టీ'ని ప్రారంభించి, 2009 ఎన్నికల్లో 16 శాతం ఓట్లు, 18 సీట్లు సాధించారు. కానీ, తర్వాత పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఆయన సోదరుడు పవన్ కళ్యాణ్ 2014లో 'జనసేన' పార్టీని స్థాపించారు. 2019లో ఒక్క సీటుతో పరిమితమైనా, పట్టు వదలకుండా పోరాడి 2024 ఎన్నికల్లో 20కి పైగా స్థానాలు గెలిచి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషిస్తున్నారు. ఇది పట్టుదలతో సాధించిన విజయంగా నిలిచింది. కర్ణాటకలో నటుడు ఉపేంద్ర స్థాపించిన పార్టీ ప్రభావం చూపలేకపోయింది. మొత్తం మీద, దక్షిణాదిలో సినిమా గ్లామర్ రాజకీయ ప్రవేశానికి బలమైన పునాది వేస్తున్నప్పటికీ, అంతిమ విజయం ప్రజామోదం, నాయకత్వ పటిమపైనే ఆధారపడి ఉంటుందని ఈ ప్రయాణాలు స్పష్టం చేస్తున్నాయి.

# కెరీర్ మొదట్లో చిరంజీవి కన్నా తనకే ఎక్కువ హిట్స్ ఉన్నాయన్న శివకృష్ణ

-నేను చేసిన తప్పులు చిరంజీవి చేయలేదు...
-అందుకే టాప్ హీరో!: సీనియర్ నటుడు శివకృష్ణ
-తాను చేసిన తప్పులు చిరంజీవి చేయలేదని వ్యాఖ్య
-అవకాశాలు అడగకపోవడం తన తప్పేనని అంగీకారం
-చిరంజీవి కీలక నిర్ణయాల వల్లే నంబర్ వన్ హీరో అయ్యారన్న శివకృష్ణ
-సీనియర్ నటుడి వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో కొత్త చర్చ



సీనియర్ నటుడు శివకృష్ణ, మెగాస్టార్ చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో మరియు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. తన కెరీర్ ఆరంభంలో చిరంజీవి కంటే ఎక్కువ హిట్స్ తనకే ఉన్నాయంటూ ఆయన చేసిన కామెంట్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఆయన తన కెరీర్ తొలినాటి రోజులను గుర్తుచేసుకున్నారు.

"మా కెరీర్ ప్రారంభంలో చిరంజీవి కంటే నాకే ఎక్కువ హిట్స్ ఉన్నాయి. అది నిజం" అని శివకృష్ణ స్పష్టం చేశారు. 1970ల చివర్లో తాము ఇద్దరం పరిశ్రమలోకి అడుగుపెట్టామని, అయితే హీరోగా తనకు త్వరగా వరుస విజయాలు వచ్చాయని తెలిపారు. అదే సమయంలో చిరంజీవి చిన్న పాత్రలు, విలన్ వేషాలు వేస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడని వివరించారు.

అయితే, చిరంజీవి నంబర్ వన్ హీరోగా ఎదగడానికి గల కారణాలను కూడా శివకృష్ణ నిజాయతీగా విశ్లేషించారు. "నేను ఎప్పుడూ నిర్మాతలను అవకాశాలు అడగలేదు. చాలా పాత్రలను తిరస్కరించాను. అది నా తప్పు. కానీ నేను చేసిన తప్పులు చిరంజీవి చేయలేదు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సరిగ్గా ఉపయోగించుకున్నాడు. అందుకే అతను నంబర్ వన్ హీరో అయ్యాడు" అని అంగీకరించారు.

తొలినాళ్లలో వాణిజ్య సినిమాల ప్రాముఖ్యతను తాను గుర్తించలేకపోయానని, పరిశ్రమకు చిరంజీవి లాంటి స్టార్ల అవసరం ఉందని శివకృష్ణ అంగీకరించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సినిమా అభిమానుల మధ్య కొత్త చర్చకు దారితీశాయి. కొందరు శివకృష్ణ నిజాయితీని మెచ్చుకుంటుంటే, మరికొందరు ఈ పోలిక అనవసరం అని అభిప్రాయపడుతున్నారు.

# నిర్మాత ఆర్బీ చౌదరి మృతిపై రజనీకాంత్ నివాళి

-ఆయన 100వ సినిమా నేనే చేయాల్సింది.. నిర్మాత ఆర్బీ చౌదరి మృతిపై రజనీకాంత్
-తన 100వ సినిమాలో నటించాలని చౌదరి కోరారని వెల్లడి
-తప్పకుండా నటిస్తానని తాను మాట ఇచ్చానన్న సూపర్ స్టార్
-ఎందరో టెక్నీషియన్లకు ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అని కితాబు



-గొప్ప వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని ఆవేదన

ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి ఆకస్మిక మృతిపై సూపర్ స్టార్ రజనీకాంత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తన 100వ సినిమాను తనతోనే తీయాలని అనుకుంటున్నట్లు చెప్పారని, అందుకు తాను అంగీకరించానని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. గురువారం చౌదరికి నివాళులర్పించిన అనంతరం రజనీకాంత్ మీడియాతో మాట్లాడారు.

"నాలుగు నెలల క్రితం 'జైలర్ 2' షూటింగ్‌లో ఉన్నప్పుడు ఆయన నన్ను కలిశారు. 'నేను 99 సినిమాలు పూర్తి చేశాను. 100వ సినిమా తీసి రిటైర్ అవ్వాలనుకుంటున్నాను. ఆ సినిమాలో మీరే నటించాలి. నా దగ్గర రెండు, మూడు కథలున్నాయి, మీరు తప్పకుండా ఈ సినిమా చేయాలి' అని అడిగారు. దానికి నేను 100 శాతం చేస్తానని మాట ఇచ్చాను" అని రజనీకాంత్ వివరించారు. ఆర్బీ చౌదరితో తాను ఒక్క సినిమా కూడా చేయనప్పటికీ, ఆయన తనకు అత్యంత సన్నిహిత మిత్రుడని తెలిపారు.

"దర్శకుడు కేఎస్ రవికుమార్ చెప్పినట్లు ఆర్బీ చౌదరి ఎందరో దర్శకులను సృష్టించారు. ఇండస్ట్రీని నిలబెట్టి, ఎందరో టెక్నీషియన్లకు ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి ఆయన" అని రజనీ కొనియాడారు. 99 సినిమాలు నిర్మించినా ఏనాడూ సమస్యలు ఎదుర్కోలేదని, ఒకవేళ సమస్య వచ్చినా నేరుగా సంబంధిత వ్యక్తి ఇంటికే వెళ్లి పరిష్కరించే గొప్ప వ్యక్తి అని గుర్తుచేసుకున్నారు.

"ఆయన ఎప్పుడూ సంతోషంగా ఉండేవారు. దాని రహస్యం ఏంటని అడిగితే 'నా పరిమితులు నాకు తెలుసు, ఆ పరిధిలోనే సినిమాలు చేస్తాను. దేవుడిపై భారం వేసి మరో ప్రాజెక్ట్‌కు వెళ్లిపోతాను' అని చెప్పేవారు. ఇంత మంచి వ్యక్తి ఇలా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకరం" అని రజనీ ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో మంగళవారం జరిగిన కారు ప్రమాదంలో ఆర్బీ చౌదరి మరణించిన విషయం తెలిసిందే.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR,
EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com